## ఆర్యవైశ్య మహాసభ నూతన కమిటీ సభ్యులకు సన్మానం

**గజ్వేల్ టౌన్, అక్టోబర్ 27 (ప్రభాతవార్త):**
గజ్వేల్ కిరాణా అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఇటీవల నూతనంగా ఎన్నికైన ఆర్యవైశ్య మహాసభ గజ్వేల్ మండల అధ్యక్షుడు జగ్గయ్యగారి శేఖర్, పట్టణ అధ్యక్షుడు అత్తెల్లి శ్రీనివాస్, మండల యువజన అధ్యక్షుడు నేతి గౌరిశంకర్‌తో పాటు నూతన కమిటీ సభ్యులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కిరాణా అసోసియేషన్ అధ్యక్షుడు సిద్ది బిక్షపతి, నాచారం ఆలయ మాజీ డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణలు మాట్లాడుతూ ఆర్యవైశ్యుల హక్కుల సాధన కోసం నూతన కమిటీ కృషి చేయాలని, సమాజ సేవలో తమవంతు పాత్ర పోషించి మంచి గుర్తింపు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు మైత్రాములు, మండల ఉపాధ్యక్షుడు మల్యాల వెంకటేశం, ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, కోశాధికారి వెంకటేశం, పట్టణ ఉపాధ్యక్షుడు అయిత సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి కొండపాక శ్రీనివాస్, కోశాధికారి కొమురవెల్లి రమేష్, నాయకులు తేరాల రాజు, ప్రసాద్, ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.



మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

## ముఖ్యమంత్రిని కలిసిన ఎమ్మెల్యే సంజీవరెడ్డి



**నారాయణఖేడ్ టౌన్, అక్టోబరు 27, (ప్రభాతవార్త):** రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డిని ఆదివారం ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. హైదరాబాద్‌లోని సిఎం నివాసంలో ఎమ్మెల్యే సంజీవరెడ్డి మర్యాద పూర్వకంగా కలుసుకుని పూల బొకేను అందచేశారు. నారాయణఖేడ్ నియోజకవర్గానికి మొదటి దశలోనే ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌ను మంజూరు చేయడం పట్ల ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని వినతి పత్రం అందచేశారు. నిధుల మంజూరుకు సిఎం సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే సంజీవరెడ్డి ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మహబూబ్‌నగర్, జడ్చర్ల శాసన సభ్యులు యెన్నెం శ్రీనివాస్‌రెడ్డి, అనిరుద్‌రెడ్డిలు ఉన్నారు.

# నిలిచిపోయిన ఆర్వోబీ నిర్మాణ పనులు

## ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణం : ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ నరోత్తం



విలేఖరులతో మాట్లాడుతున్న ఎస్సీ కార్పోరేషన్ మాజీ చైర్మన్ నరోత్తం

**జహీరాబాద్, అక్టోబరు 27, ప్రభాతవార్త:** జహీరాబాద్ పట్టణంలో రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులు పూర్తి చేయడంలో ప్రభుత్వ నిర్లక్ష్యం తగదని ఎస్సీ కార్పోరేషన్ మాజీ చైర్మన్ ఏర్పుల నరోత్తం ధ్వజమెత్తారు. ఆదివారం వై నరోత్తం పట్టణంలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ వెంతెన నిర్మాణం పనులు పూర్తి కాక ప్రయాణీకులు, వాహన చోదకులు పడుతున్న పాట్లు అన్నీ ఇన్ని కావన్నారు. 2019లో 90 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో 39 కోట్లతోమూడు సంవత్సరాలలో నిర్మాణం పనులు పూర్తి చేయుటకు కాంట్రాక్టర్‌తో ఒప్పందం కుదుర్చుకుని వంతెన నిర్మాణం పనులను ప్రభుత్వం ప్రారంభించి నేటికి 5 సంవత్సరాలు గడుస్తున్నా నిర్మాణం పనులు పూర్తి చేయలేకపోయిందన్నారు. అసంపూర్తిగా నిర్మాణం పనులతో ఓ వైపు, సర్వీసు రోడ్డు సక్రమంగా లేక మరోవైపు ప్రయాణీలు నిత్యం పరేషాన్ అవుతూ ప్రయాణించాల్సిన దుస్థితి దాపురించిందని వాపోయారు. వర్షం కురిసిన సమయాల్లో అయితే ప్రయాణీకులు పాట్లు చెప్పనలవిగా ఉంటాయన్నారు. వంతెనను అంచనాలతో సర్వీస్ రోడ్డుకు కేటాయింపులు ఉండగా ప్రభుత్వం ఎందుకింత అలక్ష్యంగా ఉంటోందని ప్రశ్నించారు. ఆర్‌అండ్‌బి అధికారులను సంప్రదిస్తే ఇదిగో పూర్తవుతుందని, అదిలో అయిపాయే అని చెప్పడమే తప్పితే నిర్మాణం పనులు పూర్తి చేయడం లేవని ఆందోళన వ్యక్తం చేశారు. 90 కోట్ల రూపాయల అంచనా వ్యయం కాగా వంతెన నిర్మాణం కేవలం 39 కోట్లు ఉండగా మిగతా 51 కోట్ల రూపాయలు దేనికి ఖర్చు చేస్తున్నారో ప్రకటించాలని డిమాండ్ చేశారు. సకాలంలో పనులు పూర్తి చేయని కాంట్రాక్టర్‌పై ఎందుకింత ప్రేమఅని, చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని మండిపడ్డారు. ప్రభుత్వం స్పందించి వంతెన నిర్మాణం పనులు పూర్తి చేసి ప్రయాణీకుల పాట్లు పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని నరోత్తం డిమాండ్ చేశారు.



మంత్రి కొండా సురేఖకు స్వామి వారి చిత్ర పటం అందజేస్తున్న దృశ్యం

## మల్లన్న ఆలయాన్ని యాదాద్రి తరహాలో అభివృద్ధి చేస్తాం : మంత్రి కొండా సురేఖ

**కొమురవెల్లి, అక్టోబర్ 27, ప్రభాతవార్త :**
మల్లన్న ఆలయాన్ని యాదాద్రి తరహాలో అభివృద్ధి చేస్తామని రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ, అటవీశాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. మండల కేంద్రంలోని శ్రీ కొమురవెల్లి మల్లన్న స్వామిని ఆదివారం కుటుంబ సమేతంగా దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడారు. మల్లన్న కళ్యాణం వరకు 50 గదుల ధర్మ శాల నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. మల్లన్న జాతరకు వచ్చే భక్తులకు గదుల సౌకర్యార్థం దాతల సహకారంతో ధర్మశాల నిర్మాణం చేస్తామన్నారు. కళ్యాణం వరకు అమ్మవార్లకు బంగారు కిరీటాలు చేయించడానికి దేవస్థానంలోని కిరీటాలకు సంబంధించిన బంగారు మిల్ట్ చేయించమన్నారు. కళ్యాణం వరకు అమ్మవార్లకు బంగారు కిరీటాలు చేస్తామన్నారు. అనంతరం మంత్రికి ఆలయ అధికారులు, అర్చకులు స్వామి చిత్ర పటం, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆమె వెంట ఆలయ అధికారులు, అర్చకులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల గొంతుకోస్తుంది

### మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు



సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేస్తున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**
ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల మాయమాటలు నమ్మి ఓట్లేస్తే అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల గొంతుకొస్తుందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో ఆదివారం లబ్దిదారులకు సిఎం ఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 11 నెలలు కావస్తున్న నేటికి 25 వేల ఉద్యోగాలకు కూడా నోటిఫికేషన్ వేయలేదన్నారు. అబద్ధాపు హామీలతో అధికారంలోకి వచ్చి రైతులకు రైతు భరోసాకు పంగ నామలు పెట్టిందన్నారు. కెసిఆర్ హయాంలో రబీకి, ఖరీఫ్‌కు రెండు పంటలకు రైతు బంధు అందించినట్లు గుర్తు చేశారు. బతుకమ్మ చీరలు, కళ్యాణ లక్ష్మీ చెక్కులను అందించడం లేదన్నారు.

**విశ్రాంత 6 వేల ఉద్యోగులకు రిటైర్మెంట్ డబ్బులు చెల్లించడం లేదు**

కాంగ్రెస్ ప్రభుత్వం విశ్రాంత 6వేల ఉద్యోగులకు రిటైర్మెంట్ డబ్బులు చెల్లించడం లేదని హరీష్‌రావు అన్నారు. జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఉపాధ్యాయుని పదవి విరమణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 15 డిఎలు చెల్లిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ఒక డిఎ మాత్రమే ప్రకటించి ఉద్యోగులకు అన్యాయం చేస్తుందన్నారు. ఉద్యోగుల 20 నుంచి 30 యేండ్ల కష్టార్జితాన్ని రిటైర్మెంట్ సమయంలో ప్రభుత్వం ఇవ్వకపోవడం సరికాదన్నారు. ప్రభుత్వం వెంటనే విశ్రాంత ఉద్యోగులకు బెనిఫిట్స్‌ను అందించాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్‌హుస్సేన్, పార్టీ శ్రేణులు మారెడ్డి రవీందర్‌రెడ్డి, రాజనర్సు, మోయిజ్ తదితరులు పాల్గొన్నారు. ప్రజాభిప్రాయ సేకరణలో జిల్లాకు చెందిన

## రాజకీయ పార్టీలు, సంఘాలు, ప్రజలు హాజరై అభిప్రాయాలను కమిషన్ ముందు ఉంచాలి

### జిల్లా కలెక్టర్ మను చౌదరి

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**
సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో కార్యాయలంలో ఈనెల 30న వెనుకబడిన తరగతుల కమిషన్(బిసి) బృందం స్థానిక సంస్థలకు కల్పించాల్సిన రిజర్వేషన్ల దామాషాను పేర్కొనే విషయంలో నిర్వహించనున్న ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో జిల్లాకు చెందిన అసక్తి గల రాజకీయ పార్టీలు, సంఘాలు, ప్రజలు హాజరై తమ అభిప్రాయాలను కమిషన్ ముందు ఉంచాలని జిల్లాన్ల కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి సూచించారు. ఈనెల 30న బృందం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు సంగారెడ్డిలోని జిల్లా కలెక్టరేట్‌లో కమిషన్ చైర్మన్ నిరంజన్ నేతృత్వంలో సభ్యులు పాల్గొని ప్రజాభిప్రాయ సేకరణ చేస్తారని తెలిపారు. రాతపూర్వకంగా లేదా నేరుగా అభ్యర్థనలను కమిషన్‌కు అందజేయాలని సూచించారు.

## బాణాసంచా విక్రయాలకు అనుమతి తప్పనిసరి : సీపీ

**సిద్దిపేట అర్బన్, అక్టోబర్ 27, ప్రభాతవార్త :**
జిల్లా పట్టణ పరిసర ప్రాంత పరిధిలోని ఆయా గ్రామాలలో ఎలాంటి అనుమతులు లేకుండా బాణాసంచా దుకాణాలను ఏర్పాటు చేసిన సరైన భద్రతా ప్రమాణాలు లేకుండా దుకాణాలు ఏర్పాటు చేసిన విక్రయాలు జరిపితే చట్ట పరంగా చర్యలు తీసుకుంటామని సీపీ డాక్టర్ అనురాధ హెచ్చరించారు. ఆదివారం ఆమె మాట్లాడుతూ దీపావళిని పురస్కరించుకొని బాణాసంచా విక్రయదారులపై ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తాత్కాలికంగా షాపులు ఏర్పాటు చేసుకునే షాప్‌ల యజమానులు సంబంధిత ఏసీపీ ద్వారా విధిగా అనుమతి తీసుకోవాలన్నారు. షాపుల వద్ద ఎలాంటి ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. బాణాసంచా దుకాణాలతో ప్రజలకు ఏదైనా ఇబ్బంది ఉంటే వెంటనే డయల్ 100కు లేదా పోలీసు కంట్రోల్ రూం 8712667100కు కాల్ చేయాలన్నారు.

## విద్యార్థుల ప్రవర్తనను తల్లిదండ్రులు గమనించాలి

**కొండపాక, అక్టోబర్ 27, ప్రభాతవార్త** విద్యార్థుల ప్రవర్తనను గమనించవలసిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందని త్రి టౌన్ సిఐ విద్యాసాగర్ అన్నారు. ఈ నెల 26న మర్పడ్గలో పోలీసు కళాబృందం నిర్వహించిన కనువిప్పు కార్యక్రమంలో అయన పాల్గొని మాట్లాడారు. అవసరం మేరకే విద్యార్థులకు సెల్ ఫోన్ ఇవ్వలని, గూగుల్ పే, ఫోన్ పే చేసేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకొవాలని సూచించారు. మూడ నమ్మకాలను నమ్మవద్దని, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. రోడ్డు నిబందనాలను, ట్రాఫిక్ నిబందనాలను పాటించి వాహనాలను జాగ్రత్తగా నడపాలని కోరారు.



విలేకరులతో మాట్లాడుతున్న డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి శంకర్

## మల్లన్నసాగర్ నిర్వాసితులకు పూర్తిస్థాయిలో పరిహారం అందించాలి

### డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్

**గజ్వేల్, అక్టోబర్ 27 (ప్రభాతవార్త):**
మల్లన్నసాగర్ నిర్వాసితులకు 2013 చట్టం ప్రకారం పూర్తిస్థాయిలో ప్రభుత్వం పునరావాసం కల్పించాలని డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ డిమాండ్ చేశారు. ఆదివారం గజ్వేల్ పట్టణంలోని మల్లన్నసాగర్ ఆర్‌అండ్‌ఆర్ కాలనీ వేములఘాట్ నిర్వాసితులను కలిసి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నేటికి 1636 కుటుంబాలకు పైగా ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేసినప్పటికీ స్థలం చూపలేదన్నారు. ఒక్క వేములఘాట్‌లోనే 600 కుటుంబాలకు ప్రభుత్వం ప్లాట్లు ఇవ్వాల్సివుందని, అన్ని కుటుంబాలకు ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ చెల్లించాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో బలవంతంగా ఇండ్లు ఖాళీ చేయించిన సమయంలో నిర్వాసితులకు చెల్లించాల్సిన రూ.50వేల రవాణా ఖర్చులను దళారులు కొట్టేసిన వ్యవహారంపై విచారణ జరిపించాలన్నారు. నిర్వాసితులు మరణిస్తే అంత్యక్రియలు చేయడానికి స్మశానవాటిక లేదని, నిర్వాసిత కుటుంబాల్లో ఎవరైనా చనిపోతే ఊరి బయట అంత్యక్రియలు చేయాల్సివస్తుందన్నారు. మల్లన్నసాగర్ నిర్వాసితుల కోసం గతంలో కాంగ్రెస్ పార్టీ పోరాటం చేసిందని, ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం సంతోషకర విషయమైనా నిర్వాసితులకు ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ అందించడంపై చొరవ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాసితులు శ్రీనివాస్‌రెడ్డి, నర్సింహారెడ్డి, ఉపేందర్, శ్రీను, డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండస్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు తదితరులు ఉన్నారు.

## అభివృద్ధిని విస్మరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

### -మంత్రి, ఎంపి, ఎమ్మెల్యేలపై మాజీ ఎమ్మెల్యే ఫైర్

**నారాయణఖేడ్ టౌన్, అక్టోబరు 27, ప్రభాతవార్త:** నియోజవర్గానికి మంజూరైన అభివృద్ధి పనులను పూర్తి చేయించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని, మంత్రి దామోదర్ రాజనర్సింహా, ఎంపి సురేష్‌కుమార్ శెట్కార్, ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి తీరుపై మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి ఫైర్ అయ్యారు. ఆదివారం స్థానిక విలేఖరులతో మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలోని బోరంలో నల్లపోచమ్మ ఇరిగేషన్, అందోల్ నియోజకవర్గంలోని లింగంపల్లి, తాట్‌పల్లి గ్రామాల్లో గత కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేయగా ప్రస్తుత మంత్రి, ఎంపి, అప్పడు బాధ్యతలు నిర్వహించిన శాసన సభ్యులు నాణ్యత రహితంగా పనులు చేసి డబ్బులు కాజేశారని ఆరోపించారు. దశాబ్ద కాలం తరువాత ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం పనులు చేపట్టేందుకు హెచ్‌పిడి పైపులక బదులుగా డిఐ పైపులు వేస్తూ నిధులు కాజేసేందుకు కుట్రలు పన్నుతున్నారని మంత్రి, ఎంపి, ఎమ్మెల్యేలపై ఫైర్ అయ్యారు. బిఆర్ఎస్ హయాంలో 1774 కోట్ల రూపాయలతో మంజూరు అయిన బసవేశ్వర లిఫ్ట ఇరిగేషన్ ప్రాజెక్టు పనులు ఎందుకు ముందుకు సాగడం లేదో ప్రకటించాలని డిమాండ్ చేశారు. ప్రాజెక్టు పనులు పూర్తయితే నియోజకవర్గలోని 7 మండలాలు, అందోల్ నియోజకవర్గంలోని 2 మండలాల ప్రజలు ప్రయోజనం పొందుతారని గుర్తు చేశారు. నాగల్‌గిద్ద మండలంలోని 8 గ్రామాల్లోని చెరువులను తను మంజూరు చేయించానని, ఆ చెరువులును ఎందుకు ప్రారంభించడం లేదని నిలదీశారు. మంజూరైన ప్రాజెక్టులను ప్రారంభించి పూర్తి చేసి నియోజకవర్గ ప్రజలకు ప్రయోజనం చేకూరేలా చర్యలు తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి మంత్రి దామోదర్ రాజనర్సింహా, ఎమ్మెల్యే సంజీవరెడ్డి, ఎంపి సురేష్‌కుమార్ శెట్కార్‌లకు హితువు పలికారు.

## సాయిబాబా స్ఫూర్తితో పౌరప్రజాస్వామిక హక్కుల పరిరక్షణకు గొంతు విప్పాలి

**సిద్దిపేట అర్బన్, అక్టోబర్ 27, ప్రభాతవార్త :**
ప్రొ॥ సాయిబాబా అలోచనా విధానాన్ని ముందుకు తీసుకు వెళ్లి పౌర ప్రజాస్వామిక హక్కుల పరిరక్షణకు ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, మేధావులు,రచయితలు, గొంతు విప్పాలని వివిధ ప్రజా సంఘాల ప్రతినిధులు పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం ఇటీవల మరణించిన సామాజిక ఉద్యమ నేత ప్రొ॥ జి.ఎన్.సాయిబాబా సంస్మరణ సభ నిర్వహించారు. తెలంగాణ పౌరహక్కుల సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షుడు రాగుల భూపతి, తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర నాయకుడు సత్తయ్య అధ్యక్షతన జరిగిన సంస్మరణ సభలో తెలంగాణ పౌరహక్కుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్.నారాయణరావు, సాయిబాబా కూతురు మంజీర, రచయిత దారం మల్లారెడ్డి, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు సంఘం, మంజీరా రచయితల సంఘం జిల్లా అధ్యక్షులు కలకుంట్ల రంగాచారి, ప్రజా కళా మండలి రాష్ట్ర అధ్యక్షులు జాన్, ప్రజానాట్య మండలి రాష్ట్ర నాయకుడు రాజనర్సింహా, సిపిఐ జిల్లా కార్యదర్శి మంద పవన్, సిపిఎం నాయకుడు గోపాల స్వామి, వివిధ సంఘాల నాయకులు చంద్రమౌళి, రామచంద్రం, అభినవ్, రాజిరెడ్డి, శంకర్, శ్రీహరి యాదవ్, సంతోష్, శ్రీకాంత్, రవి, బాలయ్య.జనార్ధన్ దేవేందర్ తదితరులు మాట్లాడుతూ సాయిబాబా ఆశయ సాధనకు నేటి తరం యువత ముందుకు రావాలన్నారు. కార్యక్రమంలో ప్రజాసంఘాలు తదితర సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



కబడ్డీ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులను సన్మానిస్తున్న దృశ్యం

## రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్‌లో సిద్దిపేట జిల్లాకు చోటు

### -రాష్ట్ర అసోసియేషన్ సంయుక్త కార్యదర్శిగా కుంటనోళ్ల శివకుమార్

**గజ్వేల్, అక్టోబర్ 27 (ప్రభాతవార్త):** తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ ఎన్నికలను ఆదివారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బాచుపల్లిలోని కాసాని కబడ్డీ అకాడమీలో నిర్వహించినట్లు సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్‌సి.సంతోష్ తెలిపారు. ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడుతూ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి కుంటనోళ్ళ శివకుమార్‌ను రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్‌లో సంయుక్త కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. కబడ్డీ క్రీడాకారులను ప్రోత్సహిసూనత అనేక జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీల్లో బాధ్యత వహిస్తూ రాష్ట్ర కబడ్డీ కార్యవర్గానికి అందుబాటులో ఉంటూ అనేక మంది కబడ్డీ క్రీడాకారులకు సేవలు అందించినందుకు తగిన గుర్తింపు తెచ్చుకున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శిగా కుంటనోళ్ళ శివకుమార్‌కు చోటు లభించడం అభినందనీయమన్నారు. ఆదివారం జరిగిన ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షునిగా కాసాని వీరేష్, ప్రధాన కార్యదర్శిగా మద్ది మహేందర్‌రెడ్డి, కోశాధికారిగా రంగారెడ్డి, జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా రవికుమార్‌లు ఎన్నికైనట్లు తెలిపారు.

## హిందూ ధర్మ పరిరక్షణకు చర్యలు తీసుకోవాలి

### -అర్చకుల సంఘం అధ్యక్షులు అన్నాజీ స్వామి



బెల్ టౌన్ షిప్‌లో సమావేశం అయిన అర్చకులు, కార్యవర్గ సభ్యులు

**రామచంద్రాపురం, అక్టోబరు 27, ప్రభాతవార్త:** రాష్ట్ర ధర్మ వ్యతిరేక చర్యల దృష్ట్యా హిందూ ధర్మ పరిరక్షణకుచర్యల తీసుకోవాల్సిన అవసరం ఉందని రామచంద్రాపురం మండల ఆలయ అర్చకులు సంఘం అధ్యక్షులు అన్నాజీ స్వామి అన్నారు. ఆదివారం రామచంద్రాపురం హిందూ ధర్మ రక్షణ సమితి ఆధ్వర్యంలో హిందూ దేవాలయాల అర్చకులు ఆలయ కార్యవర్గ సభ్యుల సమావేశం బెల్ టౌన్ షిప్ వెంకటేశ్వర కళ్యాణ మండపంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నాజీ స్మామి మాట్లాడుతూ హిందూ దేవాలయాలపై జరుగుతున్న దాడులు ఎదుర్కొనేందుకు హిందూవులంతా దేవాలయం కేంద్రంగా నిత్యం కలుస్తూ జాగ్రత్త పాడాల్సిన అవసరం ఉందన్నారు. కులాన్ని ఇంటిలోపేల వదిలేసి సమాజంలో హిందువుగా ఉండాలన్నారు. దైవ చింతనతో పాటు దేశభక్తిని అలవర్చుకోవాలన్నారు. పూర్వం దేవాలయాల ఆదారంగానే ధర్మరక్షణ జరిగేదని గుర్తు చేశారు. అర్చకులు,ఆలయ కార్యవర్గం బాధ్యులు భక్తులను నిత్యం ధర్మరక్షణపై భక్తులను చైతన్యం చేస్తూ ఉండాలని తెలంగాణ ప్రాంత సామాజిక సద్భావన ప్రముఖ సల్లాన్ చక్రవర్తుల రామకృష్ణ సూచించారు. యువత నిత్యం ఆలయ సందర్శన చేయాలని, ప్రతి ఆలయానికి కమిటిలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ధర్మ జాగరణ కొరకు యువత సైనికులుగా పని చేయాలని వివరించారు. కార్యక్రమంలో అర్చకల సమితి ఉపాధ్యక్షులు శేఖర్, రామచంద్రాపురం ధర్మ జాగరణ ప్రముఖ పవన్‌శ్రీకాంత్, కార్యకర్తలు యాగిశెట్టి హనుమంతరావు, ముకుందరెడ్డి, కృష్ణమూర్తి చారి, హరిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## దేశ రక్షణలో సైనికుల పాత్ర గొప్పది

### -మెదక్ ఎంపి రఘునందన్‌రావు



**గజ్వేల్ టౌన్, అక్టోబర్ 27 (ప్రభాతవార్త):** దేశ రక్షణలో సైనికుల పాత్ర గొప్పదని మెదక్ ఎంపి రఘునందన్‌రావు అన్నారు. ఆదివారం గజ్వేల్ పట్టణంలో ఆజాద్ డిఫెన్స్ అకాడమీ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎంపి రఘునందన్‌రావు మాట్లాడుతూ గ్రామీణ యువతకు ప్రోత్సాహం అందిస్తున్న అకాడమీ సభ్యులను అభినందించారు. దేశ రక్షణ కోసం యువత ముందుకు రావాలన్నారు. యువత దేశాన్ని కాపాడడానికి ఆర్మీ, బిఎస్ఎఫ్, సిఐఎస్ఎఫ్ పంపించాలంటే కుటుంబసభ్యులు భయపడుతున్నారని అన్నారు. దేశ రక్షణే ప్రథమ కర్తవ్యంగా భావించే సైనికులతో మనమంతా సురక్షితంగా ఉన్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆజాద్ డిఫెన్స్ అకాడమీ చైర్మన్ నీల బాలచంద్రం, డైరెక్టర్ షఫీ, మాజీ సైనిక ఉద్యోగులు, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జోగిపేట మార్కెట్ చైర్మన్‌గా జగన్మోహన్‌రెడ్డి



జోగిపేట నూతన మార్కెట్ చైర్మన్ మక్త జగన్మోహన్‌రెడ్డిని సన్మానిస్తున్న మంత్రి దామోదర్ రాజనర్సింహ

**జోగిపేట, అక్టోబర్ 27, ప్రభాతవార్త:** జోగిపేట వ్యవసాయ మార్కెట్ కమిటి నూతన చైర్మెన్‌గా అందోలు మండలం నేరెడిగుంటకు చెందిన మక్త జగన్మోహన్‌రెడ్డి ఆదివారం నాడు పదవీ ప్రమాణ స్వీకారం చేశారు. మంత్రి దామోదర్ రాజనర్సింహ సమక్షంలో జోగిపేటలో నూతన పాలకవర్గంతో జిల్లా మార్కెటింగ్ అధికారి రియాజ్ పదవీ ప్రమాణ స్వీకారం చేయించారు. ఇందులో చైర్మెన్‌గా మక్త జగన్మోహన్‌రెడ్డి, వైస్ చైర్మెన్‌గా వై.సత్యనారాయణ, డైరెక్టర్లుగా శంకర్, దాని బాయ్, ఎం.డి.ఫరూక్‌అలి, పి.అశోక్, పి.మధుసూధన్‌రెడ్డి, డి.బాలయ్య, జి.రాజేష్‌గౌడ్, ఎం.సంగమేశ్వర్, పి.కోమల్‌రెడ్డి, ఎర్ల ప్రతాప్, సి.హెచ్.బిక్షపతి, పిర్లమర్ల నాగరాజులు ఉన్నారు. ఈ సందదర్భంగా నూతన చైర్మెన్ మక్త జగన్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ జోగిపేట మార్కెట్ అభివృద్ధికి మంత్రి దామోదర్ రాజనర్సింహ సహకారంతో తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జోగిపేట మార్కెట్ కమిటి కార్యదర్శి సునీల్‌తోపాటు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేస్తున్న సరస్వతి శిశుమందిరాలు

### మెదక్ ఎంపి రఘునందన్‌రావు



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపి రఘునందన్‌రావు

**గజ్వేల్, అక్టోబర్ 27 (ప్రభాతవార్త):** సరస్వతి శిశుమందిరాలు విద్య వికాసాన్ని పంచుతూ సమాజంలో తమదైన ప్రత్యేకత చాటుకుంటున్నట్లు మెదక్ ఎంపి రఘునందన్‌రావు పేర్కొన్నారు. ఆదివారం గజ్వేల్ పట్టణంలోని సరస్వతి శిశుమందిర్ పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్ మరియు అదనపు తరగతి గదులను ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి, సామాజిక సమరసత వేదిక రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ నరేష్‌బాబుతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ విలువలతో కూడిన విద్యను అందిస్తూ జాతి వికాసంలో తనదైన ముద్ర వేసుకుంటున్న సరస్వతి శిశుమందిరాలు సమాజంలో విద్య, యజ్ఞం లక్ష్యంగా విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేస్తుందన్నారు. అంతేకాకుండా తమదైన శైలిలో పాఠశాల అధ్యాపకులు ప్రత్యేక విద్యాబోధన చేయడం అభినందనీయమన్నారు. సరస్వతి శిశుమందిరాలు భిన్నమైన పాత్ర పోషిస్తూ విద్యార్థులను జాతికి అంకితం చేస్తున్నట్లు పేర్కొన్నారు. వివిధ పాఠశాలలకు భిన్నంగా అడుగులు వేస్తున్న ఈ పాఠశాలలు జాతీయ భావనను పెంపొందిస్తూ తీర్చిదిద్దుతుండగా, ప్రధాని నరేంద్రమోడి ఉన్నత లక్ష్యంతో చేపడుతున్న కార్యక్రమాలకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. గజ్వేల్ సరస్వతి శిశుమందిర్ పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తున్న డాక్టర్ నరేష్‌బాబును అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల నిర్వాహకులు డాక్టర్ పద్మజ్యోతి, డాక్టర్ మీలా శ్రీధర్, దొంతి నరేష్, పాఠశాల ప్రిన్సిపాల్ హరీనా పవన్ తదితరులు పాల్గొన్నారు.

## గజ్వేల్‌లో ఆర్చరీ శిక్షణ కేంద్రం ఏర్పాటు

**గజ్వేల్, అక్టోబర్ 27 (ప్రభాతవార్త):**
తెలంగాణ రాష్ట్ర ఆర్చరీ అసోసియేషన్ ఎన్నికలు ఆదివారం హైద్రాబాద్‌లోని మాసబ్‌ట్యాంక్ వద్ద ఆర్చరీ అసోసియేషన్ కార్యాలయంలో నిర్వహించగా గజ్వేల్‌కు చెందిన ప్రముఖ హైకోర్టు న్యాయవాది, టివైఆర్ సంస్థల చైర్మన్ తలకొక్కుల రాజును అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా తలకొక్కుల రాజు మాట్లాడుతూ గత నాలుగు పర్యాయాలుగా తెలంగాణ మరియు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్చరీ అసోసియేషన్‌కు అందించిన సేవలకు గుర్తింపుగా రాష్ట్ర అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. గత 40 సంవత్సరాలుగా అనేక పర్యాయాలు ఉమ్మడి మెదక్ జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షునిగా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నప్పుడు రాష్ట్ర వాలీబాల్ అసోసియేషన్ ఉపాధ్యక్షునిగా, ఉమ్మడి మెదక్ జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షునిగా సేవలు అందించి ఉమ్మడి మెదక్ జిల్లాలో గజ్వేల్‌లో అనేక రాష్ట్ర, జాతీయ వాలీబాల్ టోర్నమెంట్ క్రీడలు నిర్వహించి అనేక మంది క్రీడాకారులకు స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగావకాశాలు పొందేందుకు తనవంతు కృషి చేశానన్నారు. ప్రస్తుతం భారత క్రీడాకారులు ప్రపంచ ఆర్చరీ ఛాంపియన్‌షిప్‌లో మొదటి స్థానంలో ఉన్నారని, ఒలంపిక్ మెడల్ తృటిలో తప్పిపోయిందన్నారు. రాబోయే ఒలంపిక్‌లో మెడల్ వచ్చే అవకాశం ఉన్న క్రీడల్లో ఆర్చరీ ఒకటని, విద్యార్థులు, యువజనులు ఆర్చరీలో శిక్షణ పొంది విద్యాసంస్థలలో, ఉద్యోగ రంగాలలో స్పోర్ట్స్ కోటాను ఉపయోగించుకోవాలన్నారు. త్వరలో గజ్వేల్‌లో ఆర్చరీ శిక్షణ కేంద్రం ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## నేడు ఆచార్య డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా

**జహీరాబాద్, అక్టోబరు 27, ప్రభాతవార్త:** పట్టణంలోని ఆచార్య డిగ్రీ కళాశాలలో ఈ నెల 28వ తారీఖున తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) ఆధ్వర్యంలో ఎంఎస్ఎన్ లాబరేటరీలో ఉద్యోగాల కల్పనకు జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు కళ్యాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చింతల హరికుమార్ తెలిపారు. డిగ్రీలో తృతీయ సంవత్సరంలో విద్యను ఆర్జిస్తున్న (ఎంపిసి, బిజడ్‌సి) విద్యార్థులు జాబ్ మేళాలో పాల్గొంటారన్నారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు వరకు జాబ్ మేళా కొనాసాగుతుందన్నారు. ఆసక్తి గల విద్యార్థులు వారి రెజ్యూమ్ ఒక పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో ఆచార్య కళాశాలకు చేరుకోవాలని సూచించారు. జాబ్ మేళాలో ఆయా కళాశాలల్లో విద్యను అందుకుంటున్న విద్యార్థులు పాల్గొన వచ్చన్నారు. అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని హరికుమార్ సూచించారు.

## దుర్గాదేవి ప్రాణప్రతిష్ట పూజల్లో మాజీ చైర్మన్

**జహీరాబాద్, అక్టోబరు 27, ప్రభాతవార్త:** నియోజకవర్గంలోని కోహీర్ మండల పరిధిలోని దిగ్వాల్ గ్రామంలో ఆదివారం దుర్గాదేవి విగ్రహ ప్రాణప్రతష్ట పూజా కార్యక్రమాలు భక్తి శ్రద్దలతో ఘనంగా నిర్వహించారు. పూజా కార్యక్రమాలకు టిజి ఐడిసి మాజీ చైర్మన్ మహమ్మద్ తన్వీర్ హాజరయ్యారు. ఆలయానికి చేరుకున్న మహమ్మద్ తన్వీర్‌ను ఆలయ నిర్వాహకులు సాదరంగా స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లింగారెడ్డి, నాయకులు వెంకట్ కృష్ణారెడ్డి, సతీష్‌గౌడ్, చంద్రప్ప, బిజీ సందీప్, మధుసూదన్‌రెడ్డి, ప్రవీణ్ సాగర్, శ్రీకాంత్, సాయితేజ, దుర్గాభవాని ఆలయ కమిటి సభ్యులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సిరికొండ మధుసూదనాచారి

## భాషా సాహిత్యాలలో ప్రతిభాశాలి దివాకర్ల వెంకటావధాని

**శాసనమండలి ప్రతిపక్షనేత మధుసూదనాచారి**

**చిక్కడపల్లి, అక్టోబరు 27 ప్రభాతవార్త:** భిన్న భాషా సాహిత్యాలలో ప్రతిభాశాలి దివాకర్ల వెంకటావధాని అని రాష్ట్ర శాసనమండలి ప్రతిపక్షనేత సిరికొండ మధుసూదనాచారి అన్నారు. ఆదివారం ఎందరోమహానుభావులు మధురస్మృతులు కార్యక్రమంలో భాగంగా త్యాగరాయ గానసభ నిర్వహణలో అధ్యక్షుడు కళావిఎస్.జనార్దనమూర్తి అధ్యక్షతన దివాకర్ల వెంకటావధాని సంస్మరణ సభ జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన మధుసూదనాచారి మాట్లాడుతూ దివాకర్ల సాహిత్య పరిశోధకుడు, విమర్శకుడు అని, పలు సాహితీ వ్యాసకర్త అని అన్నారు. కీలక ప్రసంగం చేసిన ప్రముఖ సాహితీవిమర్శకులు రమణ వెలమకన్ని మాట్లాడుతూ ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాఖాధిపతిగా తెలుగు భాషాభివృద్ధికి విశేషంగా కృషి చేశారన్నారు. ఆయన శిష్యరికంలో ఎందరో ప్రముఖులుగా గుర్తింపు పొందారని, అందులో వారిలో డాక్టర్ సి.నారాయణరెడ్డి వంటివారున్నారన్నారు. కార్యక్రమంలో గాయకులు శ్రీధరం రామసుబ్రహ్మణ్యం, గానసభ పాలకమండలి సభ్యులు బండి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సాహిత్య అవగాహనతోనే పాటలు రాయగలం

**-ప్రముఖ సినీగేయరచయిత మౌనశ్రీ మల్లిక్**



మాట్లాడుతున్న నల్లా రాధాకృష్ణ

**చిక్కడపల్లి, అక్టోబరు 27 ప్రభాతవార్త:** సమాజంలోని సాహిత్యాన్ని చదివినప్పుడే సినిమాలలో గొప్పపాటలు రాయగలరని ప్రముఖ సినీగేయ రచయిత మౌనశ్రీ మల్లిక్ అభిప్రాయపడ్డారు. ఆ సాహిత్య అవగాహనతోనే 'ఇండియన్ ఫైల్స్' అనే సినిమాలో తాను రాయగా ఎం.ఎం.కీరవాణి పాడిన 'తిరిగి చూడు తిరిగి చూడు' అనే పాట నాకు ఎన్నో అవార్డులను తెచ్చి పెట్టిందన్నారు. ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో బహుజన సాహిత్య అకాడమి ఆధ్వర్యంలో అకాడమి తెలంగాణ రాష్ట్ర విభాగం రాష్ట్ర సదస్సు జరిగింది. రాష్ట్ర అధ్యక్షుడు ఎం.ఎం.గౌతమి అధ్యక్షతన జరిగిన సదస్సుకు గౌరవ అతిథిగా హాజరైన అకాడమి జాతీయ అధ్యక్షుడు నల్లా రాధాకృష్ణ మాట్లాడుతూ బహుజన సాహిత్యాన్ని ముందుకు తీసుకుపోవడం కోసం డిసెంబరు 15న దేశరాజధాని న్యూఢిల్లీలో వెయ్యిమందితో జాతీయ సదస్సును నిర్వహించబోతున్నట్లు వివరించారు. ఈ సదస్సుకు ప్రపంచంలోని ఎనిమిది దేశాల నుంచి, దేశంలోని 27 రాష్ట్రాల నుంచి ప్రతినిధులు హాజరవుతున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సదస్సులో అకాడమి కర్ణాటక రాష్ట్ర అధ్యక్షురాలు, రచయిత ఎన్‌పి.వెంకమ్మ, ఎపి విభాగం కార్యదర్శి ఎన్.ఫణికుమార్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి మామిడాల సంతోష్‌రెడ్డి, నాజర్‌పాషా, విష్ణు, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## విశ్వకర్మ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి



సమావేశానికి హాజరైన విశ్వకర్మ వృత్తిదారులు సంఘం నాయకులు

**సరూర్‌నగర్, అక్టోబరు 27 ప్రభాతవార్త:** రాష్ట్రంలో విశ్వకర్మ కార్పొరేషన్‌ను ఏర్పాటుచేసి బడ్జెట్‌లో రూ.250 కోట్లు కేటాయించాలని విశ్వకర్మ వృత్తిదారుల రాష్ట్ర సంఘం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఆదివారం మీర్‌పేట్ కార్పొరేషన్‌లో సంఘం నాయకుడు సుంకోజు యాదగిరిచారి అధ్యక్షతన సంఘం రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా హాజరైన నాయకులు మాట్లాడుతూ విశ్వకర్మీయులు చేసుకునే వృత్తుల్లో కార్పొరేట్ స్థాయి సంస్థలు, కంపెనీలు రావడంతో కుల వృత్తులు చేసుకునే వారు ఇబ్బందులు పడుతున్నారని విచారం వ్యక్తం చేశారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోని వారు పనులు లేక నగరాలకు వలస వచ్చి ఇతర పనులు చేసుకుంటున్నారని వారు వెల్లడించారు. ఈ నేపథ్యంలో విశ్వకర్మీయులకు ప్రభుత్వం అండగా నిలిచి వారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని వారు కోరారు. అదే విధంగా వృత్తిదారులను ఆదుకోవడానికి కార్పొరేషన్ ఏర్పాటు చేసిన 250 కోట్లు మంజూరు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంల రాళ్ళబండి కుమారస్వామి, గుంటోజు భీష్మాచారి, శ్రీనివాసచారి, ఇదుక్కోజు జగదీశ్వరచారి, నారోజు నర్సింహచారి, తాటిపాముల కృష్ణమాచారి, యాచారం నారాయణచారి, శ్రీరామోజు రామాచారి, పుట్టోజు సంతోష్‌కుమార్, శివకోటి విష్ణుచారి తదితరులు పాల్గొన్నారు.

## వెంకట్‌రెడ్డికి ఘన నివాళులు

**సరూర్‌నగర్, అక్టోబరు 27 ప్రభాతవార్త:** మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీకి దివంగత అధ్యక్షుడు పెద్దబావి వెంకట్‌రెడ్డి లేని లోటు ఎన్నటికీ తీర్చలేనిదని తెలంగాణ పిసిసి ప్రధాన కార్యదర్శి, మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీని ప్రాణంగా భావించి అహర్నిశలు పని చేసిన వెంకట్‌రెడ్డి ప్రథమ వర్ధంతి బడంగ్‌పేట్ పాత గ్రామ పంచాయతీ చౌరస్తాలో ఘనంగా జరిగింది. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆమె వెంకట్‌రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పారిజాత మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావాలని ఆశించిన వెంకట్‌రెడ్డి పార్టీ అధికారంలోకి వచ్చే ముందే ఈ లోకాన్ని వీడడం అందరినీ బాధించిందని విచారం వ్యక్తం చేశారు. అనునిత్యం పార్టీ కోసం పని చేసిన వెంకట్‌రెడ్డిని పార్టీ నాయకులు, కార్యకర్తలు స్ఫూర్తిగా తీసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు చిగిరింత నర్సింహారెడ్డి, కార్పొరేషన్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్‌రెడ్డి, కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్‌రెడ్డి, గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోయపల్లి గోవర్ధన్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బోయపల్లి రాఘవేందర్‌రెడ్డి,నాయకులు రాళ్ళగూడెం శ్రీనివాస్‌రెడ్డి, బాల్‌నింగని జంగయ్య, గట్టు బాలకృష్ణ, బంగారి అశోక్, దిండు శ్రీనివాస్‌గౌడ్, పెద్దబావి బాబు సుదర్శన్‌రెడ్డిలతో పాటు సుభాన్ యాదవ్, రంజిత్, సూర్గంటి విజయ్, కుమార్, క్యారగారి శ్రీధర్, గిరి ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



వెంకట్‌రెడ్డికి నివాళులర్పిస్తున్న పారిజాత, కాంగ్రెస్ నాయకులు

# ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయాలి

**సైఫాబాద్, అక్టోబరు 27 ప్రభాతవార్త:** గడిచిన అసెంబ్లీ ఎన్నికల ముందు తెలంగాణ ఉద్యమ కారులకు సిఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీలను అమలుచేసి ఉద్యమకారుల బంధువుగా మారాలని తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు ఆదివారం ఫోరం చైర్మన్ డాక్టర్ చీమా శ్రీనివాస్ మాట్లాడుతూ ఉద్యమకారులను గత బిఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చి పెద్దఎత్తున ఎన్నికల ప్రచారం చేసి గెలిపించుకోవడం జరిగిందని గుర్తు చేశారు. రేవంత్‌రెడ్డి అధికారంలోకి వచ్చి 10 నెలలు గడిచినా ఇంతవరకు ఉద్యమకారులకు ఇచ్చిన హామీలలో ఒక్కటీ అమలు చేయకపోవడం అన్యామన్నారు. ఉద్యమకారులకు ఇచ్చిన హామీల అమలుపై స్పష్టమైన ప్రకటన చేయాలని, ఉద్యమ కారులను గుర్తించడానికి ఒక కమిటీని ఏర్పాటుచేసి, గుర్తింపు కార్డులను ఇవ్వాలని, ఉద్యమకారులకు 250 గజాల స్థలం కేటాయించాలని, రూ. 25 వేల పెన్షన్ ఇవ్వాలని, కళాకారులకు సాంస్కృతిక సారథిలో 1000 మందికి ఉద్యోగాలు కల్పించాలని, ఇందిరమ్మ ఇళ్లలో పది శాతం వాటా కల్పించాలని, అమంవీరుల కుటుంబాలను అన్నివిధాల ఆదుకోవాలని, ఉద్యమ కారులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని, వృద్ధ కళాకారులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని, ఉద్యమ కారులను రాష్ట్ర సాధకులుగా గుర్తించి గౌరవించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ఫోరం నాయకులు వీరాస్వామి, సుదర్శన్‌యాదవ్, ప్రసాద్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



ఉద్యమ కారుల సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ చీమా శ్రీనివాస్

# నాయీబ్రాహ్మణుల పొట్టకొడుతున్న కార్పొరేట్ కంపెనీలు

**యువశక్తి రంగారెడ్డి, జిల్లా అధ్యక్షులు నర్సింహనాయి**

**మొయినాబాద్, అక్టోబరు 27, ప్రభాతవార్త :** రాష్ట్రంలో కొన్ని కార్పొరేట్ కంపెనీలు నాయి బ్రాహ్మణుల పొట్టకొట్టె ప్రయత్నం చేస్తున్నారని సంఘం యువశక్తి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు నర్సింహనాయి, మాట్లాడుతూ కొన్ని వందల సంవత్సరాల నుండి క్షౌరవృత్తి పై ఆదారపడి ఈ సమాజలో ఎన్నో మళినాలను ప్రజల వద్దకు రాకుండా కాపాడింది, మంగళివారన్నారు, ఈ దేశంలో వైద్యం లేని సమయంలో గర్భిణీలకు ప్రసవ సమయంలో ఎలాంటి వైద్యవిద్య,చదువు లేకున్న గ్రామాల్లో ప్రతి ఇంటిలో ఎలాంటి అనార్ధాలు జరగకుండా పండంటి బిడ్డలకు పురుడుపోసింది నాయి బ్రాహ్మణులే, గ్రామాల్లో ఎవరి మరణించినా, వారి వారి యొక్క ఆచారాల ప్రకారం సాంప్రదాయల ప్రకారం దినకర్మలు జరిగితే వారి ఇంటి పేరుతో ఎంత మంది కుల బలగం ఉంటే అంత మందికి డబ్బులు ఉన్నా లేకున్నా కులవృత్తులకు కట్టుబడి సేవలందిచామని గుర్తుచేశారు, ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా యువశక్తి రంగారెడ్డి, జిల్లా అధ్యక్షులు నర్సింహ నాయి,మాట్లాడుతూ నాయి బ్రాహ్మణుల వృత్తి పై కొన్ని కార్పొరేట్ శక్తులు వారి జీవితాలను చిదిమేసేలా ప్రయత్నాలు చేస్తున్నాయని, నగరాల్లో ఎప్పటి నుంచే వా బ్రతుకులను చిదిమేస్తున్నాయని, యూపి, బిహార్, ఒడిసా నుండి తెలంగాణకు వలుసవచ్చి సెలూన్ షాపులు పెట్టి రాష్ట్ర నాయినాయిబ్రాహ్మణుల పొట్టకొడుతున్నారని, మొయినాబాద్ మండలం లో సెలూన్ కార్పొరేట్ పేర్లతో రెండు కొత్త దుకాణాలు ప్రారంభి చారని, గ్రామ ప చాయితీలు ఇతర రాష్ట్రాల నుండి వచ్చి బ్యూటి పార్లర్‌ల పెర్లతోదుకాణాలు ఏర్పాటుచేస్తున్నారని తక్షనమే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, తక్షణమే చర్యలు తీసుకోవాలని మంగలి కులస్తులు వందల సంవత్సరాలనుండి "కుల వృత్తుల మీద ఆదరపడుతున్నారని, క్షౌర వృత్తి మాకు దైవంతో సమానమన్నారు, బ్యూటిపార్లర్‌ల పెర్లతో గ్రామాలకు వచ్చిన కార్పొరేట్ సంస్థలు గ్రామలకు వచ్చి కులవృత్తులు చేస్తాయా?అని ప్రశ్నించారు, తక్షణమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నాయిబ్రాహ్మణుల కులవృత్తుల సంరక్షణకు రక్షణ కవచంగా ఉండి, వాటిని కాపాడలని నాయిబ్రాహ్మనులు తప్పా మరె వరు క్షౌర వృత్తిని చెయకూడదని జీవో విడుదల చేయాలని ఈ సందర్బంగా కోరారు, నాయిబ్రాహ్మనులంతా యువశక్తి పెరుతో అందరు ఏకమై ఉన్నామని త్వరలోనే యువశక్తి రాష్ట్ర నాయకత్వ ప్రభుత్వాన్ని కలుస్తుందని నాయిబ్రాహ్మనుల డిమాండ్‌లను వెల్లడిస్తుందన్నారు, సమాజంలో అన్నికులాల మద్దతు మానాయిబ్రాహ్మనులకు ఉందన్నారు, వెంటనే రాష్ట్ర ప్రభుత్వ న్యాయం చేయాలని డిమాండ్ చేశారు, కాదని కార్పొరేట్ పేర్లతో బ్యూటి పార్లల పెర్లతో అనుమతులిస్తే గ్రామాల్లో కులవృత్తు లకు అనుమతులు ఇచ్చిన అధికారులే రావాల్సి ఉంటుందన్నారు, మా న్యాయమైన డిమాండ్‌లను ప్రభుత్వ పరిష్కరించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమిస్తామన్నారు.

## అనుమతి లేకుండా బాణసంచాలు నిల్వ చేస్తే చర్యలు : ఎసిపి వాసాల సతీష్

**హుస్నాబాద్ రూరల్, అక్టోబరు 27, ప్రభాతవార్త:** వ్యాపారస్థులు అనుమతి లేకుండా బాణసంచాలు నిల్వ చేసినా,తయారు చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని హుస్నాబాద్ ఎసిపి వాసాల సతీష్ హెచ్చరించారు.ఆదివారం రోజున ఎసిపి కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసే బాణసంచా దుఖానాలలో వ్యాపారస్థులు పోలీస్,మున్సిపల్,అగ్నిమాపక, విద్యుత్ శాఖలు నిర్దేశించిన ప్రదేశాలలో మాత్రమే బాణసంచాలు విక్రయించాలని, దుకాణాల సమీపంలో ఇసుక, నీరు, ఫైర్ ఎక్స్‌ట్రిమిషన్‌లు ఉంచుకోవాలన్నారు.బాణ సంచాలు విక్రయించే వారితో పాటు కాల్చేవారు సైతం తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వివరించారు.ప్రతీ వ్యాపారస్థుడు కూడా కచ్చితంగా అనుమతి తీసుకుని మాత్రమే దుఖానాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసే దుఖానాలు జనవాసాలకు, పెట్రోల్ బంక్‌లకు అగ్ని ప్రమాదాలు జరిగేలాంటి ప్రదేశాలకు దూరంగా ఉంచాలన్నారు.

## అక్కన్నపేటకు అంబులెన్సు మంజూరు చేయండి

**బిఎస్‌పి నియోజకవర్గ ఇన్‌చార్జి రవీందర్‌గౌడ్**

**అక్కన్నపేట, అక్టోబరు 27,ప్రభాతవార్త :** అక్కన్నపేట మండలానికి ప్రభుత్వం అంబులెన్స్ మంజూరు చేయాలని బిఎస్పి నియోజకవర్గ ఇంచార్జీ పచ్చిమట్ల రవిందర్‌గౌడ్ డిమాండ్ చేశారు.ఆదివారం రోజున మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పార్టీ నాయకులతో కలసి సందర్శించారు.ఆదివారం మద్యాహ్నమే ఆసుపత్రి తాళం వేసి ఉండడాన్ని తీవ్రంగా ఖండించారు.మండలంలో 37 గ్రామ పంచాయతీలతో పాటు 61తండాలు ఉన్నాయని ఈ ప్రాంతంలో ఎక్కువ శాతం నిరుపేద కుటుంబాలకు చెందిన వారితో పాటు గిరిజనులే ఎక్కువ ఉంటారని ఈ ప్రాంతంలో కనీసం ఒక్క ప్రయివేట్ ఆసుపత్రి కూడా లేదని ఉన్న ఆసుపత్రికి తాళం వేస్తే ప్రజలు అనారోగ్యాలకు గురైతే ఎక్కడికి వెళ్లాలని ప్రశించారు.ఈ ప్రాంత ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాల్సిన బాద్యత ప్రభుత్వం పైనే ఉందని కావున ఆసుపత్రిలో పూర్తి స్థాయి సిబ్బందని నియమించి రోగుల సౌకర్యార్థం అంబెలెన్స్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఎనగందుల శంకర్‌తో పాటు తదితరులు ఉన్నారు.

## కార్మికులకు అండగా సిఐటియు

**-రాష్ట్ర అధ్యక్షుడు చుక్క రాములు**

**గుమ్మిడిదల, అక్టోబరు 27 ప్రభాతవార్త:** గుమ్మిడిదల మండలం బొంతపల్లి పారిశ్రామిక వాడలో ఆదివారం న్యూ లాండ్ పరిశ్రమ కార్మికులు ఏర్పాటు చేసిన అభినందన సభకు ముఖ్య అతిథిగా సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు, యూనియన్ అధ్యక్షులు చుక్క రాములు హాజరయ్యారు. వేతన ఒప్పందం పూర్తయిన సందర్భంగా అభినందన సభను కార్మికులు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా చుక్క రాములు మాట్లాడుతూ న్యూలాండ్ పరిశ్రమలో చారిత్రాత్మకమైన వేతన ఒప్పందం కార్మికుల ఐక్యతతో చేయడం జరిగిందని అన్నారు. ఇంత మంచి వేతన ఒప్పందం చేయడానికి ఐక్యంగా ఉన్న కార్మికులకు జేజేలు తెలియజేశారు. తక్కువ సమయంలో వేతన ఒప్పందం పూర్తి చేయడం జరిగిందన్నారు. 14 వేల రూపాయలు, ఇతర అనేక సౌకర్యాలు వేతన ఒప్పందంలో సాధించడం జరిగిందన్నారు. వీడీఏ పెంచడం, రిటైర్‌మెంట్ బెనిఫిట్‌లు, అనేక కొత్త కొత్త సౌకర్యాలు సాధించడం జరిగిందన్నారు. సీఐటీయూ ఉన్నచోట కార్మికులకు అనేక సౌకర్యాలు సాధించి పెట్టడం జరుగుతుందని, ఇది సీఐటీయూ గొప్పతనం అని అన్నారు. భవిష్యత్తులో కూడా కార్మికులందరూ ఐక్యంగా ఉండి హక్కులు సాధించుకోవాలని కోరారు. కార్మికులకు అండగా ఉండే ఎర్ర జెండా సీఐటీయూ మాత్రమే అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బి. మల్లేష్, రాష్ట్ర కమిటీ సభ్యులు కె. రాజయ్య, యూనియన్ జనరల్ సెక్రటరీ వెంకటేష్, నాయకులు శ్రీధర్ తదితరులు ప్రసంగించారు.



నిల్వ ఉన్న మురుగు నీటిని తొలగిస్తున్న అధికారులు

**వార్త ఎఫెక్ట్**

## గౌరవెల్లిలో నిల్వ ఉన్న మురుగు నీటి తొలగింపు

**అక్కన్నపేట, అక్టోబరు 27,ప్రభాతవార్త :** శనివారం రోజున ప్రభాతవార్తలో పంచాయతీలలో గాడి తప్పిన పాలన అనే శీర్షికతో ప్రచురితమైన వార్త మండల అధికారులను కదిలించింది. ప్రభాతవార్తలో ప్రచురితమైన వార్తను చూసిన మండల ప్రజా పరిషత్ అధికారి బానోతు జయరాం ఆదేశాల మేరకు ఎంపివో గుగులోతు మోహన్‌నాయక్ ఆదివారం ఉదయమే గౌరవెల్లి ప్రాజెక్టులో భూములు కోల్పోయిన నిర్వాసితులు నిర్మించుకున్న ఇండ్లకు దారి లేకుండా నిల్వ ఉన్న మురుగు నీటిని పరిశీలించారు. జెసిబి సహాయంతో ఆ మురుగు నీటిని తొలగించే వరకు అక్కడే ఉన్నారు.అనంతరం గ్రామంలో లోతట్టు ప్రాంతంలో ఉన్న పలువురు ప్లాట్ల యజమానులు ప్లాట్లలో మట్టి పోయించుకుని నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని వారికి నోటీసులు జారీ చేయాలని కార్యదర్శి మాలోతు నిర్మళను ఆదేశించారు.యజమానులు వినని పక్షంలో అట్టి ప్లాట్లను గ్రామ పంచాయతీ స్వాదీనం చేసుకోవడం జరుగుతుందని వారికి హెచ్చరికలు జారీ చేశారు.అయితే ఈ విషయాన్ని కాలనీ వాసులు అధికారుల దృష్టికి పలుమార్లు తీసుకెళ్లినా ఏ అధికారి పట్టించుకున్న పాపాన పోలేదని,ప్రభాతవార్తలో వార్తను ప్రచురించి సమస్యను పరిష్కరించినందుకు ప్రభాతవార్త ప్రతినిధులకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## నేడు జరిగే ఎమ్మార్పీఎస్ సదస్సును విజయవంతం చేయాలి

**వెల్దుర్తి, అక్టోబరు 27 ప్రభాతవార్త:** ఈ నెల 28న ఎమ్మార్పీఎస్ సదస్సును సిద్ధిపేటలో నిర్వహించడం జరుగుతుందని ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మాసాయిపేట యాదగిరి మాదిగ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా మందకృష్ణమాదిగ హాజరవుతున్నారని, ఉమ్మడి జిల్లాలోని ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ప్రభుత్వ తీరును ఎండగడదామని, మాదిగలు మరో యుద్ధానికి సిద్ధం కావాలన్నారు. ఎస్సీ వర్గీకరణ అమలు చేయకుండా ఉద్యోగ నియామకాలు చేపట్టి మాదిగలకు అన్యాయం చేస్తున్నారని అన్నారు. మాదిగలు న్యాయం జరిగేలా చూస్తానని హామీఇచ్చిన సిఎ ఇప్పుడు స్పందించడం లేదన్నారు.





సికింద్రాబాద్‌లో ఇంపీరియల్ గార్డెన్స్‌లో పురాతన వాహనాల ప్రదర్శనలో ఉంచిన కారును పరిశీలిస్తున్న ప్రజలు

# గిరిజన చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలి

**సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రవీంద్రాచారి**

**సరూర్‌నగర్, అక్టోబర్ 27 ప్రభాతవార్త:** రాష్ట్రంలో గిరిజన చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆందోజు రవీంద్రాచారి డిమాండ్ చేశారు. ఆదివారం మీర్‌పేట్ లెనిన్‌నగర్‌లో తెలంగాణ గిరిజన సమాఖ్య బాలాపూర్ మండల సమావేశం జరిగింది. సమాఖ్య జిల్లా కార్యదర్శి జర్పుల శివనాయక్ ఆధ్వర్యంలో రమావత్ చత్రు నాయక్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రవీంద్రచారి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాలు నిర్వీర్యం చేసే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు. దీని వల్ల బడుగు, బలహీన వర్గాల వారిపై దాడులు పెరిగి నిందితులకు శిక్షలు లేకుండా పోతున్నాయని ఆయన అన్నారు. అంతే కాకుండా అటవీ హక్కుల చట్టం ప్రకారం గిరిజనులకు దక్కాల్సిన భూములు దక్కకపోవడంతో పాటు వారిపై పోలీసుల, ఫారెస్టు అధికారుల జులుం పెరిగి వారు సాగు చేస్తున్న భూములను బలవంతంగా స్వాధీనం చేసుకుంటున్నారని ఆయన తెలిపారు. ఇక ముందైనా ప్రభుత్వాలు స్పందించి గిరిజనుల హక్కులను కాపాడాలని ఆయన కోరారు. కార్యక్రమంలో బండ యాదమ్మ యాదవ్, పిచ్చిరాజు, శంకరయ్య, జాజాల అంజయ్య, కిరణ్ నాయక్, నవీన్ నాయక్, మధు నాయక్, నాగరాజు నాయక్, రాజేష్ నాయక్, మధుచారి, చందులాల్ తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో బాలాపూర్ మండల గిరిజన సమాఖ్య అధ్యక్షునిగా జఠావత్ రెడ్యా నాయక్‌ను, కార్యదర్శిగా రమావత్ చత్రునాయక్‌ను, ఉపాధ్యక్షునిగా రవినాయక్‌ను, సహాయ కార్యదర్శిగా కేతావత్ బాలు నాయక్‌ను, కోశాధికారిగా నేనావత్ కిషన్‌నాయక్‌ను, కార్యవర్గ సభ్యునిగా హనుమా నాయక్, కౌన్సిల్ సభ్యునిగా దత్తు నాయక్‌ను ఎన్నుకున్నారు.



మాట్లాడుతున్న రవీంద్రచారి

## రాష్ట్రంలో 10 లక్షలకుపైగా ఉజ్వల కనెక్షన్లు

**కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి**

**కంటోన్మెంట్, అక్టోబరు 27 ప్రభాతవార్త :** ప్రజలందరికి అందుబాటు ధరల్లో భద్రతతో కూడిన ఇంధనం అందుబాటులో ఉంచాలనేది మోదీ సర్కారు లక్ష్యమని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. ఎల్‌పిజీ వల్ల కాలుష్య రహిత పద్ధతిలో వంట చేసుకోవడంతో పాటు ఆర్యోగం కాపాడుకోవడం పర్యావరణ పరిరక్షణలో భాగమని అన్నారు. సికింద్రాబాద్ కిక్ విలేజ్ గాయత్రి గార్డెన్‌లో ఎల్‌పిజీ డిస్ట్రిబ్యూటర్స్ సమిమ్మట్ 2024లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేదల జీవితాల్లో వెలుగులు తీసుకురావడంలో ఎల్‌పిజీ పాత్ర ఎంతో కీలకమన్నారు. కట్టెలపొయ్యి పొగతో మనదేశంలో పేద అక్కా చెల్లెళ్ల కళ్లల్లో నీళ్ల రావొద్దనే లక్ష్యంతో మోదీ ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకాన్ని తీసుకొచ్చారని తెలిపారు. దేశవ్యాప్తంగా దాదాపు 10కోట్లకు పైగా పేద మహిళలకు ఈ స్కీం అందజేసినట్లు వివరించారు. ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే దాదాపు 15లక్షలకు పైగా ఉజ్వల కనెక్షన్‌లు ఉన్నాయన్నారు. అలాగే తెలంగాణ రాష్ట్రంలోని 90 శాతం ఇళ్లల్లో ఎల్పీజీ కనెక్షన్‌లు ఉన్నాయన్నారు. వినియోగదారులకు సకాలంలో రీఫిల్‌లు అందజేయడంలో డిస్ట్రిబ్యూటర్‌ల కృషి అభినందనీయమని పేర్కొన్నారు.

**మనిషి ఎలా బ్రతకాలో బ్రతకకూడదో చెప్పే**

## 'జేబు చెప్పిన ఊసులు' : రమణాచారి

**రవీంద్రభారతి, అక్టోబరు 27 ప్రభాతవార్త :** జేబులో డబ్బులు ఎవరి కోసం ఖర్చుపెట్టినా మన అవసరాల కోసం ఎంతోకొంత జాగ్రత్త చేసుకోవాలి.. దాచుకున్న డబ్బు చివరిదశలో ధైర్యాన్నిస్తుంది, ఆసరాగా నిలుస్తుంది.. మన ఖర్చుల్ని, తొందరపాటుతనాన్ని ఆపులేకాదు వేసుకున్న చొక్కాజేబులు కూడా ప్రశ్నిస్తుంటాయి.. ఆ జేబు చెప్పే నిజాలు మన జీవితాలను సక్రమంగా నడుచుకోమని ప్రేరేపిస్తూ మనిషి ఎలా బ్రతకాలో, ఎలా బ్రతకకూడదో చెప్పే వాస్తవ సంఘటనల సమాహారమే జేబు చెప్పిన ఊసులు నాటకం అని తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు డా. కె.వి.రమణాచారి తెలిపారు. ప్రముఖ సాంస్కృతిక సంస్థ రసరంజని ఆధ్వర్యంలో ప్రతీనెలా నాటకం.. ప్రేక్షకుడికి వినోదం.. నటుడుకి ఆనందం, అదే మాబాట మాటనే నినాదంతో నిర్వహిస్తున్న నాటక ప్రదర్శనలో భాగంగా నేడు 28 సోమవారం రాత్రి 6.30గంటల నుండి రవీంద్రభారతి ప్రధాన మందిరంలో సిరిమువ్వ కల్చరల్స్ హైదరాబాద్ సమర్పణ, స్నిగ్ధ రచన, మంజునాథ దర్శకత్వంలో రూపొందిన జేబు చెప్పిన ఊసులు నాటకం ప్రదర్శింపబడుతుందని, అధిక సంఖ్యలో నాటకప్రియులు, ఔత్సాహిక ప్రేక్షకులు విచ్చేసి ఈ సందేశాత్మక నాటకాన్ని దర్శించి సంస్థను, కళాకారులను ప్రోత్సహించాలని కోరారు.

## తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశం

**నిజాంపేట్, అక్టోబరు 27, ప్రభాతవార్త**

హైదరాబాద్‌లో తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశం నిర్వహించడం జరిగింది. సమావేశంలో వివిధజిల్లాలకు సంబంధించిన సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగినటువంటి కార్యక్రమంలో తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని కూడా ఎన్నుకోవడం జరిగింది. ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా రిటైర్డ్ ఐఏఎస్ అధికారి జగన్మోహన్ వ్యవహరించగా ఇండియన్ ఒలింపిక్ సంఘం ఎకెఎఫ్ఐ సభ్యులు అబ్జర్వవర్‌లుగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకో వడం జరిగింది. తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ నూతన అధ్యక్షునిగా కాసాని వీరేష్ ముదిరాజ్, ప్రధానకార్యదర్శిగా మహేందర్‌రెడ్డి, కోశాధికారిగా రవి, ఇతర కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతన అధ్యక్షునిగా ఎన్నుకోవడిన కాసాని వీరేష్ ముదిరాజ్ మాట్లాడుతూ తనను అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు వివిధ జిల్లాల అధ్యక్ష కార్యదర్శులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## శబరిమలకు అయ్యప్పస్వాముల పాదయాత్ర

**ఘట్‌కేసర్, అక్టోబరు 27, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ నుంచి ఆదివారం అయ్యప్పస్వాములు శబరిమలకు పాదయా త్రగా బయలుదేరారు. ఘట్‌కేసర్ మున్సిపల్ శివారెడ్డిగూడలోని శ్రీదండ్లగడ్డ ప్రసన్నవీరాంజనేయస్వామి దేవాలయంలో ఆదివారం అయ్యప్పదీక్షలో ఉన్న స్వాములు గురుస్వామి చేతుల మీదుగా ఇరుముడి పుచ్చుకొని ప్రత్యేక పూజలు చేసి శబరిమలకు పాదయాత్ర చేపట్టారు. శ్రీధర్మశాస్త్రసేవాసమితి స్వాములు టి.కిరణ్‌గౌడ్, బి.మనోజ్, బి.తరుణ్, వెంకట్‌రాంరెడ్డి, బి.రవికాంత్, పి.మహేందర్, పి.భానుచందర్, ఎస్.వినోద్, జె.సందీప్‌లు మహాపాదయాత్రలో పాల్గొంటున్నారు. హైదరాబాద్ బషీర్‌బాగ్ నుంచి పవన్‌నాయుడు గురుస్వామి ఆధ్వర్యంలో శబరిమలకు వెళ్లి డిసెంబర్ 3న అయ్యప్పస్వామిని దర్శించుకోనున్నారు. ఈసందర్భంగా సన్నిధానం స్వాములు వారికి వీడ్కోలు పలికారు.

**కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి**

**మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ జీవన్‌రెడ్డి**

**దూల్‌మిట్ట, అక్టోబరు 27, ప్రభాతవార్త :** ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని చేర్యాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ కామెడీ జీవన్‌రెడ్డి అన్నారు. ఆదివారం దూల్‌మిట్ట మండలంలోని లింగాపూర్ గ్రామంలో ఐకెపి వద్ద కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను దళారులకు అమ్మి నష్టపోవద్దని సూచించారు.ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో మద్దతు ధర ఏ గ్రేడ్‌కు 2320 కాగా బి గ్రేడ్‌కు 2300 ఉందన్నారు.రైతులు ధాన్యాన్ని కళ్లాల వద్దే ఆరబెట్టుకుని కొనుగోలు కేంద్రాల వద్దకు తీసుకురావాలన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు జక్కిరెడ్డి సుదర్శన్‌రెడ్డి,మండల అధ్యక్షులు కోల సాయిలు, మండల ప్రధానకార్యదర్శి గద్దల మహేందర్,మద్దూర్ మండల కార్యదర్శి శ్రీధర్ రెడ్డి, ఉపాధ్యక్షులు మనోహర్, మాజీ సర్పంచ్ బండి చంద్రయ్య, లక్ష్మీరెడ్డి, కనుకయ్య, నాయకులు రామిరెడ్డి, సతీష్, రాజయ్యమహేందర్ పాల్గొన్నారు.

**మూఢ నమ్మకాలపై పోలీస్ కళా బృందం అవగాహన**

**వెల్దుర్తి, అక్టోబరు 27 ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఎం.జలాల్‌పూర్ తండాలో శనివారం రాత్రి బాణమతి, మూఢ నమ్మకాలపై పోలీస్ కళా బృందం ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. జిల్లా ఎస్పి ఉదయ్ కుమార్ ఆదేశానుసారం స్థానిక ఎస్ఐ రాజు ఆధ్వర్యంలో హెడ్ కానిస్టేబుల్ సురేందర్, లాయక్ అలీల ఆధ్వర్యంలో తండా వాసులకు బాణమతి, మూఢనమ్మకాలపై అవగాహన కల్పించారు. బాణమతి, మంత్రాలు అనే మూఢనమ్మకాలను ప్రజలు నమ్మవద్దని అన్నారు. గ్రామాల్లో మూఢ నమ్మకాలను విడనాడి నవ సమాజంలో జరుగుతున్న అభివృద్ధి వైపు అడుగు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ సిబ్బందితో పాటు తండా వాసులు పాల్గొన్నారు.

## పెట్రోల్‌బంకుకు నిప్పుపెట్టిన కేసులో ఇద్దరి అరెస్ట్

**నాచారం, అక్టోబరు 27 ప్రభాతవార్త:** మల్లాపూర్ ఇండియన్ పెట్రోల్ బంక్‌కు లైటర్‌తో నిప్పు పెట్టిన వ్యక్తిని నాచారం పోలీసులు రిమాండ్‌కు తరలించారు. మంటలను ఆర్పేందుకు ప్రయత్నించని క్యాషియర్‌ను కూడా పోలీసులు అరెస్టు చేశారు. ఎస్సై మైబెల్లి కథనం ప్రకారం. శనివారం రాత్రి మీర్‌పేట్‌కు చెందిన చందన్‌కుమార్ (19) మరో ఇద్దరితో కలిసి మల్లాపూర్ ప్రధాన రోడ్డులో ఉన్న ఇండియన్ పెట్రోల్ బంక్ (బ్రయిట్ వే ఫ్యూయల్ స్టేషన్)కు పెట్రోల్ పోయించుకునేందుకు వచ్చాడు. ఇతని తరువాత పెట్రోల్ కోసం డబ్బాతో వచ్చిన వ్యక్తికి క్యాషియర్ పెట్రోల్ పోశాడు. దీంతో ముందుగా వచ్చిన చందన్‌కుమార్ ఆగ్రహంతో ఊగిపోయాడు. తనకు ముందుగా పెట్రోల్ పోయాలని లేనిచో పెట్రోల్ బంక్‌ను కాల్చుతానని హెచ్చరించాడు. అవునా కాల్చుచూద్దాం అంటూ క్యాషియర్ బదులు ఇచ్చాడు. దీంతో అతని జేబులో ఉన్న లైటర్ (పెట్రోల్ గన్)తో పెట్రోల్ పోస్తుండగా వెలిగించాడు. దీంతో ఒక్కసారిగా మంటలంటుకున్నాయి.దీంతో మేనేజర్ బిక్షపతి వెంటనే స్పందించి మంటలను ఆర్పాడు. అనంతరం పెట్రోల్ బంకుకు నిప్పుపెట్టిన చందన్‌కుమార్‌ను పట్టుకొని పోలీసులకు అప్పగించారు.

## డిజె నృత్యాలతో న్యూసెన్స్..ఆరుగురిపై కేసు నమోదు

**-డిజె సిస్టమ్ స్వాధీనం**

**ఘట్‌కేసర్, అక్టోబరు 27, ప్రభాతవార్త:** ఫామ్ హౌస్‌లో డిజే శబ్దాలతో న్యూసెన్స్ చేసిన ఆరుగురిపై కేసు నమోదు చేసినట్లు ఘట్‌కేసర్ సీఐ పి.పరశురాం తెలిపారు. ఘట్‌కేసర్ మున్సిపల్ అంకుశాపూర్ సమీపంలోని కాంటినెంట్ ఫామ్‌హౌస్‌లో డిజే పెట్టి నృత్యాలు చేస్తూ న్యూసెన్స్ చేస్తున్నారని స్థానికులు ఘట్‌కేసర్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు ఫాంహౌస్‌కు చేరుకొని తనిఖీచేసి విచారణ జరిపారు. కార్యక్రమం నిర్వహిస్తున్న వరుణ్, వికాస్, డిజే యాజమాని అంజన్‌కుమార్, డిజే ఆపరేటర్ లోకేశ్వర్, కాంటినెంట్ మేనేజర్ సుధీర్, కాంటినెంట్ యాజమాని ఆకాష్‌లపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. డిజే నిషేధం ఉండగా ఫాంహౌస్‌లో డిజే సౌండ్ సిస్టమ్‌ని ఏర్పాటు చేయడంతో డిజే సామాగ్రిని స్వాధీనం చేసుకొని కేసు దర్యాప్తు జరుపుతున్నామని సీఐ పరశురాం తెలిపారు.

